| | | | |
|---|---|---|---|
| Published Date: | 22 Aug 2017 | Publication: | Eenadu |
| Edition: | Hyderabad | Page No: | 14 |
| Circulation: | Nil | | |

# టీసీఎస్ క్విజ్ పోటీల విజేత 'ఫిట్జీ'



ప్రథమ బహుమతి అందుకుంటున్న ఫిట్జీ విద్యార్థులు

నారాయణగూడ, న్యూస్‌టుడే: టీసీఎస్ ఐటీ విజ్ అంతర్ పాఠశాలల క్విజ్ పోటీలు సోమవారం కింగ్‌కోఠిలోని భారతీయ విద్యాభవన్ సభా మందిరంలో నిర్వహించారు. నగరంలోని సుమారు 80 విద్యా సంస్థల్లో 8 నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు అవకాశం కల్పించారు. క్విజ్ మాస్టర్ బాలసుబ్రహ్మణ్యం సంధించిన ప్రశ్నలకు విద్యార్థులు చకచకా సమాధానాలిస్తూ ఆశ్చర్యచకితుల్ని చేశారు. అయిదు రౌండ్లలో ఈ పోటీలు జరిగాయి. ఫిట్జీ జూనియర్ కళాశాల విద్యార్థులు పీయూష్ శాండిల్య, అక్షయ్ కొల్లి విజేతగా నిలిచారు. వీరికి రూ.60వేలు, అలాగే రన్నరప్‌గా నిలిచిన మహ్మద్ హుష్మీ, సంహిత సాగర్ (శ్రీచైతన్య కళాశాల-నారాయణగూడ)లకు రూ.40 వేల విలువ చేసే బహుమతి ఓచర్లను జేఎన్‌టీయూ ఉపాధ్యక్షులు ఆచార్య ఎ.వేణుగోపాల్‌రెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతిభ అనేది ఒక్కరి సొత్తు కాదని, ప్రయత్నిస్తే అందరూ గొప్పవాళ్లు అవుతారన్నారు. టీసీఎస్ ప్రాంతీయ హెడ్, ఉపాధ్యక్షులు రాజన్న విద్యార్థులను అభినందించారు. ఇక్కడి విజేతలు ముంబయిలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు.